

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం,21 డిశంబర్ 2025

8 పేజీలు


## అభివృద్ధి పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

### - మున్సిపల్ అధికారులకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆదేశించారు. శనివారం భీమవరం నరసయ్య అగ్రహారంలో సుమారు 5కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు, సెంటర్ లైటింగ్, డివైడర్, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. 5వ వార్డు కుముదవల్లి రోడ్డు నుండి ఆర్టీసీ డిపో అవుట్ గేట్ వరకు జరుగుతున్నఈనిర్మాణ పనులను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరిశీలించి మున్సిపల్ అధికారుల నుండివివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 330 మీటర్లుసిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని, మరో రెండు వందల మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మించవలసి ఉందని అధికారులు తెలిపారు. నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మిగిలిన సిమెంట్ రోడ్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ఏర్పాటుపనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పనులను అధికారులు

- తరువాయి 2లో..

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

### - స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ద్వారా తగ్గిన వ్యాధులు : మంత్రి పార్థసారథి





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని "పర్యావరణంలో అవకాశాలు' అనే థీమ్‌తో కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారథిలాంఛనంగా ప్రారంభించారు. చీపుర్లు చేత బట్టి గ్రామస్తులతో కలిసి రహదారులను శుభ్రం చేశారు.పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రికొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 సంకల్పంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి

- తరువాయి 2లో..

## విద్యార్థుల చేత భారీ వృక్షాలు నరికిస్తున్న ఐటిఐ యాజమాన్యం

### - మండిపడుతున్న తల్లిదండ్రులు



**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామంలో ఉన్న భీమవరం ప్రభుత్వ ఐటిఐ యాజమాన్యం విద్యార్థుల చేతికి గొడ్డలి,కత్తి వంటి పరికరాలను ఇచ్చి భారీవృక్షాలను వారితో నరికిస్తున్నారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు

- తరువాయి 2లో..

## డిప్యూటీ సిఎం సభకు కేంద్ర మంత్రి,డిప్యూటీ స్పీకర్ ,మంత్రులు,ఎమ్మెల్యేలు

### - అమరజీవి జలధార ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన పవన్ కళ్యాణ్






**తణుకు,మేజర్‌న్యూస్:** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో అమరజీవి జల ధార పనులకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాలో 68 లక్షల మందికి సురక్షిత తగునీరు అందించే ప్రక్రియలో రూ.3050 కోట్ల నిధులతో ప్రాజెక్టు పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పెరవలి జాతీయ రహదారి ఆనుకుని శనివారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు విచ్చేసిన పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రులతో కలిసి ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన భార్యాభహిరంగ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొన్నారు.నీటి ఎద్దడి ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరమని ఈసందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ డిప్యూటీ స్పీకర్

- తరువాయి 2లో..

## పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి



**పెరవలి /నరసాపురం,మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ సురక్షితమైన త్రాగు నీరును అందించాలి అనే దిశగా జలజీవన్ మిషన్ నిధులు రూ.3,050 కోట్ల నిధులతో ప్రతిష్ఠాత్మంకంగా చేపట్టిన అమరజీవి జలధర వాటర్ గ్రీడ్‌ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం పెరవలివిచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ పూల బొకే అందజేసి స్వాగతం పలికారు.

## స్వచ్ఛ జిల్లాగా 'పశ్చిమ'ను

# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి

### - శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు,జిల్లా కలెక్టర్ నాగరాణి






**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే మొట్టమొదటి స్థానంలో పశ్చిమను స్వచ్ఛ జిల్లాగా నిలిపేందుకు ప్రజలు,యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు తెలిపారు మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా "పర్యావరణంలో అవకాశాలు' అనే థీమ్‌తో మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో భీమవరం విష్ణు కాలేజీ ఆడిటోరియం నందు నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి,ఆర్డీవో అండ్ భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర శాసనసభ

- తరువాయి 2లో..

# పోగొట్టుకున్న గొలుసు అప్పగించి నిజాయితీ చాటిన మహిళ

**– తిరిగి అప్పగించిన పోలీసు అధికారులు**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు 1 టౌన్ పోలీసు అధికారులు సమయస్ఫూర్తితో పోగొట్టుకున్న బంగారు గొలుసు బాధితురాలికి అందించారు.ఏలూరు డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ వారి సిబ్బంది వివరాలు వెల్లడించారు. తన అవసరాల నిమిత్తం బంగారం తాకట్టు పెట్టేందుకు వెళ్తూ, పొరపాటున దారిలో బంగారు గొలుసు పోగొట్టుకున్న ఒక మహిళకు ఏలూరు పోలీసులు అండగా నిలిచారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ సమయంలోనే ఆ వస్తువును తిరిగి బాధితురాలికి అందజేశారు.ఏలూరు పోస్టల్ కాలనీకి చెందిన గోవాడ విజయ లక్ష్మి శనివారం తన బంగారు గొలుసును తాకట్టు పెట్టేందుకు బయలుదేరారు. ఏలూరు లోని 'హాయి హోటల్' సమీపంలో ఆమె ప్రయాణిస్తుండగా, గొలుసు ఎక్కడో జారి పడిపోయింది. విషయాన్ని గమనించిన ఆమె వెంటనే ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సత్యనారాయణని కలిసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందిన వెంటనే ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అప్రమత్తమై, ఎస్సై సిహెచ్. దుర్గాప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ మోహన్ కృష్ణ నాగార్జునలతో కూడిన బృందాన్ని రంగంలోకి దింపారు.పోలీసులు గొలుసు పడిపోయిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు.పోలీసుల విచారణ కొనసాగుతుండగా, కోడెలు ప్రాంతానికి చెందిన అడ్డగార్ల లక్ష్మి ఇందిర అనే మహిళ తనకు దొరికిన గొలుసును తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమె నిజాయితీని పోలీసులు అభినందించారు.

రికవరీ చేసిన బంగారు గొలుసును ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ బాధితురాలు విజయ లక్ష్మికి అందజేశారు.తన వస్తువు తిరిగి దొరుకుతుందని ఆశ వదులుకున్న సమయంలో, పోలీసులు ఇంత వేగంగా స్పందించి గొలుసును ఇప్పించినందుకు ఆమె ఇన్స్పెక్టర్ సత్యనారాయణకి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు విలువైన వస్తువులతో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా వస్తువు పోగొట్టుకున్నా లేదా అనుమానిత వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# కంతేరులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**ఇరగవరం మేజర్ న్యూస్ :** స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో మండలంలోని కంతేరులో మూకుమ్మడి పారిశుధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. స్వచంద్ర స్వర్ణంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధా కృష్ణ ఆదేశాలు మేరకు ప్రతి శనివారం మండలంలో అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలో,గ్రామంలోని అన్ని విభాగల అధికారులు, సిబ్బంది పారిశుధ్య పనులు చేస్తారని చెప్పారు. దీనిలో భాగంగా శనివారం మండలంలోని కంతేరులో ఈ పనులు ప్రారంభించినట్లు చెప్పారు.కార్యక్రమంలో ఏవో పి ఆర్ డి నర్సింహామూర్తి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ఉపాధిహామి సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ జిల్లాగా 'పశ్చిమ'ను

# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి

మొదటిపేజి తరువాయి

ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి పట్టణం మంచి పర్యావరణంతో నివాసయోగ్యంగా ఉండాలి అంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్వచ్ఛతపై ముందుకు కదలాలన్నారు. మితిమీరిన పొల్యూషన్ కారణంగా సుప్రీంకోర్టు ఢిల్లీని నివాసయోగ్యం కాదని ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ఒక థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఇప్పటివరకు 12 స్వచ్ఛత కార్యక్రమాలను మన జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. నరసయ్య అగ్రహారంలో పార్కు అస్తవ్యస్తంగా ఉందని వార్త చదివిన వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయడం, వారు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఒక ఉదాహరణగా తెలిపారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చెత్త నిర్వహణ సక్రమంగా చేపట్టకపోతే మన జిల్లానే కాదు, ప్రపంచం మొత్తం పెద్ద ప్రమాదంలో పడుతుందన్నారు. విద్యార్థులు సమస్యలకు పరిష్కారాలను ఆవిష్కరించి అమలుకు ముందుకు రావాలన్నారు. విద్యార్థులు, ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్టులను అమలు చేస్తే మంచి ఫలితాలను రాబట్ట వచ్చున్నారు. భీమవరం పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా రూపుదిద్దేందుకు ఎంతో కృషి చేస్తే గాని నేటికీ కొంత ఫలితాన్ని సాధించగలిగామని, ప్రజల భాగస్వామ్యం కూడా చాలా ముఖ్యమన్నారు.తొలుత ఉప సభాపతి, జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు కేటాయించిన ఎనిమిది చెత్త సేకరణ ట్రక్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు. రూ.3.30 లక్షల విలువ కలిగిన ఒక్కొక్క ఆటోను ఏడు నియోజకవర్గాలలోని నరసాపురం వేములవీదేవి వెస్ట్,పేరుపాలెం సౌత్, భీమవరం లోసరి,ఉండి దొండనపూడి, తాడేపల్లిగూడెం మాధవరం,ఆచంట వల్లూరు,పాలకొల్లు పాలకొల్లు రూరల్,తణుకు తేతలి పంచాయతీలకు కేటాయించడం జరిగింది. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణహిత ఆవిష్కరణలను స్వయంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. మేలైన ప్రాజెక్టులను వినియోగంలోనికి తీసుకురావడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్డీవో అండ్ మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, విష్ణు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పి.రోహిత్, మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, ఎంహెచ్ఓ ఆర్.సోమశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ పనుల పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ రహీం, ఏ ఈ రవితేజ,బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, కాంట్రాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

మొదటిపేజి తరువాయి

అధికారులు,జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్జీఓలు, కార్పొరేటుసంస్థలు, విద్యార్థులు, యువత, సేవాసంస్థలు,స్వచ్ఛందంగా పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ఈ రోజున స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర అనకాపల్లి జిల్లాలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఆరు నెలలుగా జరుగుతున్నాయని, ఒక్కరోజు చేస్తే ఫలితాలు రావని క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహించుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు.రూ.30వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక,బలహీనులు అవుతారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్సలు కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రతపై గతంలో కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు ద్వారా వీధులు పూర్తిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులచేత భారీ వృక్షాలు నరికిస్తున్న ఐటిఐ యాజమాన్యం

మొదటిపేజి తరువాయి

తీవ్రంగా స్పందిస్తూ చదువుకోడానికి ఐటిఐకి మా పిల్లల్ని పంపిస్తే ఇలాంటి పనులు చేయించడమేమిటిని వారికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల చేత భారీ వృక్షాలను నరికించడం ఏమిటని ప్రశ్నిస్తే ప్రతినెల మూడవశనివారం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రలో కార్యక్రమంలో భాగ ంగా చేయిస్తున్నామని యాజమాన్యం చెప్పడం ఎంతవరకు సమంజసం అనివారు అంటున్నారు. మైనార్టీ తీరని పిల్లలచేత ఇలాంటిపనులు చేయించడం ఏమిటని పలువురు సామాజిక వేతలు ప్రశ్నిస్తున్నారు. గొడ్డలితో చెట్టు నరికేటప్పుడు అదిపట్టు తప్పితేవారికి జరిగే ప్రమాదానికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు అంటున్నారు. ఇకనైనా అధికారులు ఇటువంటి పనులు చేయిస్తున్న ఐటిఐ యాజమాన్యంపై దృష్టిపెట్టి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డిప్యూటీ సిఎం సభకు కేంద్ర మంత్రి, డిప్యూటీ స్పీకర్ ,మంత్రులు,ఎమ్మెల్యేలు

మొదటిపేజి తరువాయి

రఘురామ కృష్ణంరాజు, మంత్రులు కందుల దుర్గేష్, పార్థసారధి, ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్,ముప్పిడి వెంకటేశ్వరరావు,సభను విజయవంతం చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### కామవరపుకోటలో వ్యభిచార గృహంపై దాడులు

**– పోలీసులు అదుపులో ముగ్గురు యువతులు**

**కామవరపుకోట,మేజర్‌న్యూస్:**మండల కేంద్రంలోని కామవరపుకోటలో ఓ వ్యభిచార గృహంపై దాడులు జరిగాయి. శనివారం స్థానిక చింతలపూడి రోడ్‌లోని చింతలకుంట వద్ద నడుస్తోన్న వ్యభిచార గృహంపై దాడులు జరపగా ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తడికలపూడి ఎస్ఐ చెన్నారావు తెలిపారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో ఓ మహిళ ఇతర ప్రాంతాల నుంచి అమ్మాయిలను తీసుకువచ్చి కుర్రాళ్లను ఆకర్షిస్తూ వ్యభిచారం నిర్వహిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యభిచార గృహంతో ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెప్పుకుంటు న్నారు. రాత్రి వేళల్లో విటులు ఇటు వైపు రావడంతో పాటు ఈ ప్రాంతంలో నివాసం ఉంటోన్న స్థానికుల ఇళ్లల్లోకి వెళ్లి మద్యం మత్తులో ఆ ఇళ్లల్లో ఉన్న మహిళలను కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని కూడా స్థానికులు చెప్పుకుంటోన్న పరిస్థితి. ఇళ్ల మధ్యలో ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# పాఠశాలలోని విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలి





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఒక్క విద్యార్థి కూడ శుభ్రత లోపం వల్ల అనారోగ్యానికి గురికాకూడదని ఐటీడీఏ పీవో కే రాములు నాయక్ తెలిపారు. మండలంలోని పాలకుంట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో ముస్తాబు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివో నాయక్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలన్నారు. చిన్నారులు అనారోగ్యానికి గురికాకూడదంటే మంచి పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని అప్పుడే వారికి చదువుకోవడానికి, ఆడుకోవడానికి బాగుంటుందని అన్నారు. చేతులు,కాళ్ళు కడుకుంటూ మంచి బట్టలు వేసుకుని,ఆహారం తీసుకునే ముందు,తీసుకున్న తరువాత టాయిలెట్‌కు వెళ్ళి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు కడుగుకోవడం తప్పనిసరి అని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి పాఠశాల తరగతి గదిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగించేలా ఈ ముస్తాబు కార్నర్ ఉంటుందన్నారు. అనంతరం నూతి రామన్నపాలెంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రం పాఠశాల వద్ద నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు,ఉపాధ్యాయుల క్వార్టర్స్ పనులను ఆయన పరిశీలించారు. దోరమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్ పనులను సందర్శించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.

## ముగిసిన పీసా శిక్షణ తరగతులు




**కుకునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో గత నాలుగు రోజుల నుండి పెస చట్టంపై ఎంపీటీసీలకు జడ్పిటిసిలకు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి పెస కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఆ శిక్షణ తరగతులు శనివారంతో ముగించటం జరిగింది ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ లో నిర్వచించిన ప్రకారం వలస పాలన చట్టాల నుండి షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రజలే కేంద్రంగా పాలన మల్లాన్ని పిసా చట్టం సూచిస్తుంది తరచుగా రాజ్యాంగంలో రాజ్యాంగం గా వర్ణించబడే పేసా చట్టం గిరిజన పాలన వ్యవస్థలను అధికారిక రాజా పాలన వ్యవస్థతో కలుపుతుంది గ్రామ స్వయం పాలన భాగస్వామ్య ప్రజాస్వామ్యం గ్రామ సభలకు అధికారం కల్పించడం గిరిజన సాంప్రదాయాలను పరిరక్షించడం పంచాయతీలకు తగిన అధికారాలను అందించడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు ఏఈ వీరస్వామి పంచాయతీ కార్యదర్శులు అజయ్ కిరణ్ సత్యనారాయణ రమేష్ ధర్మ గో విందు గణేష్ నాగ దుర్గ సచివాలయ సిబ్బంది పేసా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపుడెక్క తొలగింపు పరిశీలించిన 'దేశం' నేత రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ప్రధాన పంట కాలవలో గుర్రపు డెక్క తొలగింపును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పారదర్శకంగా జరగాలని, క్రింది స్థాయి వరకు సాగునీరు వెళ్లేందుకు పూర్తిస్థాయిలో డెక్కను తొలగించాలన్నారు. డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ గుబ్బల మర్రాజు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు తాతాజీ, నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, డిసి వైస్ చైర్మన్ అందే రామకృష్ణ, సంబంధిత అధికారు లతో కలిసి దగ్గరుండి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, బొల్లా నారాయణ విఠల్ (చంటి), పాల రాంబాబు, చినిమిల్లి యుగంధర్ బాబు, పంపన భగవాన్, అడబాల నాగ మురళీకృష్ణ, చెల్లబోయిన పెద్దిరాజు, యర్రంశెట్టి వేణు, దండుబోయిన నాగేశ్వరరావు, సరిహద్దుల దావీదు, కాండూరి సాయి,కొత్తపల్లి నాని, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం : దేశం నేత కిరణ్

**నరసాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషికి తోడుగా భారతీయ జనతా పార్టీ అండతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త దిశను చూపుతూ ప్రజల నమ్మకాన్ని బలపరుస్తోంది.

కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి రాష్ట్రం వేల కోట్లు,లక్షల కోట్లు అప్పులు, వడ్డీల భారంతో పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉండగా, ఆ పరిస్థితుల్లోనూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పాలన సాగిస్తోందని పట్టణంలోని పదవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అధికారి కిరణ్ అన్నారు. శనివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. మూడు నెలల క్రితం 16 వేల మంది ప్రభుత్వ



ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించగా, నిన్న మరో 6 వేల మంది పోలీసు కానిస్టేబుళ్లకు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చిందని,పంచాయతీ రాజ్ శాఖలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 10 వేల మంది ఉద్యోగులకు ప్రమోషన్లు మంజూరు చేస్తూ ఉద్యోగుల్లో ఉత్సాహం నింపినట్లు తెలిపారు.ఎన్నో కోర్టు కేసులను ఎదుర్కొని గెలిచి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఒకవైపు లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గం, అధికారులు అహర్నిశలు శ్రమిస్తూ వందలాది ప్రైవేటు కార్పొరేట్, ఐటీ, మాన్యుఫాక్చరింగ్ కంపెనీలను రాష్ట్రానికి ఆకర్షించే ప్రయత్నాలు చేస్తూ, సుమారు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణోత్సవ విగ్రహాలతో ఆర్ఆర్ రైస్ మిల్ ప్రాంగణ నందు 3 రోజులపాటు వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు, శనివారం రాత్రి దేవరపల్లి రామకృష్ణ దంపతులచే గణపతి హోమం ఉచిత సామూహిక శ్రీ చక్ర పూజలు నిర్వహించారు,ఆదివారం ఉదయం నుండి అన్నవరం సత్యదేవుని విగ్రహములతో సామూహిక సత్యదేవుని వ్రతాలు మూడువేల కలశాలతో వ్రతం నిర్వహిస్తారు, సోమవారం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు,

## తిరుమల తిరుపతి దేవస్థానాలకు కూరగాయలు అందజేత



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండలం నుండి దాతల సహాయ సహకారములతో తిరుమల తిరుపతి దేవస్థానాలకు కూరగాయలు పంపించినట్లు వెల్లంకి నాగమల్లేశ్వరరావు తెలిపారు. మండలంలోని దాతల సహాయ సహకారంతో పెద్ద తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి 13 టన్నులు వివిధ రకాల కూరగాయలు, చిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి నాలుగు టన్నుల కూరగాయలు అందజేసినట్లు తెలిపారు. మేళ తాళములతో, హారతి సమర్పించి కూరగాయల వాహనాలతో బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్ద తిరుపతిలో ప్రతినిత్యం లక్షలాదిమంది తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారని దీనిలో భాగంగా చనుబండ గ్రామం నుండి కూరగాయలు అందజేయటం పుణ్యఫలాలను అందజేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కూరగాయలు అందజేసిన ప్రతి ఒక్కరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, నవరం రామారావు, నెక్కలపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో తడి పొడి చెత్తను వేరు చేయండి

– ఎంపీడీవో వెంకటలక్ష్మి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తడి పొడి చెత్తను వేరు చేసి వాటి నుండి సంపద సృష్టించాలని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి కార్యదర్శులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.శనివారం పి.అంకంపాలెంలో స్వచ్ఛందంగా – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఈవోపీఆర్డి నిఖిల్ మధు చరణ్, ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్ సంపద తయారీ కేంద్రానికి వెళ్లి గ్రీన్‌అంబాసిమెంట్స్ డంపింగ్ యార్డ్ దగ్గర తడి, పొడి చెత్త వేరుచేసి సంపదన తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే వెంకటలక్ష్మి మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని అన్నారు ప్రతి పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలని సంపద తయారీ కేంద్రంలో చెత్తను వేరు చేసి సంపద సృష్టించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ తాగునీరు సరఫరా విద్యుత్ లైటులు పునరుద్ధరణ చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సెల్ ఫోన్ అపహరించి డబ్బులు కాజేసిన వారి ఆట కట్టించిన సైబర్ పోలీసులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆశ్రం మెడికల్ కాలేజీ క్వార్టర్స్‌లో ఉంటున్న తలారి లక్ష్మీనారాయణ అనే వ్యక్తి అనే వ్యక్తి సెల్ ఫోన్‌ను ఏలూరు బస్సు స్టేషన్‌లో బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని వ్యక్తి మొబైల్ దొంగలించినట్లు,అదే మొబైల్ ఫోన్‌తో 19,550 రూపాయలను ఫోన్‌పే ద్వారా దొంగిలించాడు.



1930కి సమాచారం అందించిన తరువాత ఏలూరు సైబర్ సెల్ అధికారులు సదరు నగదు ను రికవరి చేసి ఫిర్యాదిదారునికి శనివారం ఏలూరు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు మహిళా ఎస్సై వల్లి పద్మ, సిబ్బంది అందజేశారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు ఆధ్వర్యంలో వారు సిబ్బంది దర్యాప్తు చేశారు.పిర్యాదుధారుడు వెంటనే 1930 కు రిపోర్ట్ చేయగా సదరు రిపోర్ట్ ఏలూరు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు కి రాబడిన సమాచారం పై ఫిర్యాదు అందుకున్న వెంటనే సైబర్ సెల్ సీఐ దాసు గారు, కే. సురేష్ కానిస్టేబుల్ తో కలిసి చర్యలు చేపట్టారు.

బాధితుడు తలారి లక్ష్మీనారాయణ,ఆ మొత్తం సైబర్ సెల్ఇన్స్పెక్టర్ తిరిగి అందజేశారు.మీ సెల్‌ఫోన్ లలో బ్యాంకు లావాదేవులకు చెందినటువంటి సమాచారాన్ని ఉంచుకోకూడదని, ఎవరిది అయినా సెల్ఫోన్ పోయినా, ఎవరైనా దొంగిలించిన ఎడల వెనువెంటనే సదరు సిమ్మును బ్లాక్ చేయించాలని, బ్యాంక్ అకౌంట్ లో కలిగినటువంటి వారు ఎకౌంటులను ఫ్రీజింగ్ చేసుకునే లాగా బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని సీఐ కోరారు. సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా స్వీయరక్షణను కలిగించుకోవాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 సమాచారం అందించిన వెంటనే సహాయ సహకారాలను అందిస్తారని సైబర్ నేరాలు పట్ల మీరు జాగ్రత్తగా ఉండడమే కాకుండా మీ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనను కల్పించి ఎవరూ కూడా సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలని ఈ సందర్భంగా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బహుమతులు కైవసం చేసుకున్న ఛాంబర్స్ విద్యార్థులు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** శుక్రవారం భీమవరం డాక్టర్ సి ఎస్ డిగ్రీ , పీజీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫ్యూజన్ -20 25 పోటీలలో ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి. శ్రీ సిద్ధి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నందు ద్వితీయ బహుమతి, జి. శివ మణికంఠ కు వర్కింగ్ మోడల్ నందు ద్వితీయ బహుమతి లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు,.చాంబర్స్ డిగ్రీ విద్యార్థుల సబ్జెక్టు పై అవగాహన పెంచుకుని అత్యుత్తమ ప్రదర్శన చేయడం ద్వారా, ఈ కాంపిటీషన్లో ద్వితీయ బహుమతి సాధించడం సంతోషంగా ఉందని కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు అన్నారు బహుమతులు సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్ఛంతో సత్కరించి అభినందించారు. కళాశాల సెక్రటరీ కెవి సీతారామరాజు మాట్లాడుతూ తమ విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞా వంతులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దడం ద్వారా ఈ రాష్ట్ర స్థాయి బహుమతులు కైవసం చేసుకోగలిగారని, భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొనే విధంగా తమ విద్యార్థులకు తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబీఎస్ మూర్తి , నందుల సీతారామరావు , ట్రెజరర్ ప్రవీణ్ భాను , అధ్యాపకులు సిరి చందన, అంజలీ, జానకిరామయ్య, రవికుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో ఉండాలి



**జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్** జంగారెడ్డిగూడెం అర్బన్ ఏరియా సుబ్బంపేట అంగన్వాడి కేంద్రంలో శనివారం ముస్తాబు కార్యక్రమం జరిగింది ఐసిడిఎస్ పిఓ పరిమి బ్యూలా మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రతను అలవాటుగా నేర్పించడం,శుభ్రమైన దుస్తులు వేసుకోవాలని, గోళ్ళు కత్తిరించుకోవాలని తల దువ్వుకొని రావాలని తదితర అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. శుభ్రతలో భాగంగా 6 రకాల పద్ధతులను చేసి,చూపించారు.
ప్రతి రోజు తల్లులు పిల్లలు శుభ్రత ను పాటిస్తే స్వచ్ఛ ఆరోగ్యం స్వచ్ఛ జంగారెడ్డిగూడెం, స్వచ్ఛ భారత్ ను సాధించుకోవడానికి వీలవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.పద్మ జ్యోతి,అంగన్వాడీ కార్యకర్తలు పి.లీలా రాణి,తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ లెర్నింగ్ కార్నివల్



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** విద్యార్థులలో వినూత్న ప్రతిభకు వేదికగా సైన్స్ లెర్నింగ్ కార్నివల్ (ఎస్.ఎల్.సి.) నిలుస్తుందని,పిల్లల్లోని అపారమైన మేధస్సుకు దర్పణం వారి సృజన అని మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు శనివారం ఉదయం నుండి, సాయంత్రం వరకు మండలం లోని మార్టేరు రెడ్డి కళ్యాణ మండపంలో స్థానిక వెలగలేరు విద్యార్థి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ లెర్నింగ్ కార్నివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులందరూ ఒక్కటిగా కలసి, తమ సృజనాత్మకత, ఆలోచనా శక్తి, నూతన ఆవిష్కరణలతో రూపొందించిన 400కు పైగా వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా రూపొందించబడ్డాయని నిర్వహికులు పడాల వెంకటరెడ్డి, సుధారాణి తెలిపారు.ప్రతి విద్యార్థి తాను తయారు చేసిన ప్రాజెక్టును వచ్చిన వారందరికీ వివరిస్తూ తమ ప్రతిభను కనబరుచుకున్నారు. పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్, ఆచంట ఎస్సై వెంకటరమణ, రాజకీయ నాయకులు,విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రదర్శనలో భౌతిక శాస్త్రం అండ్ రసాయన శాస్త్రం సామాజిక శాస్త్రాలుకంప్యూటర్, కోడింగ్ నైపుణ్యాలు ,రోబోటిక్స్,గణిత శాస్త్రం,ఇంగ్లీష్వంటి విస్తృత అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక పండుగ, జాతరలా జరిగిన ఈ ప్రదర్శన ను పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వచ్చి తిలకించడం విశేషం

## రామ్ రాజ్ కాటన్ లో నాణ్యమైన వస్త్రాలు : ఎమ్మెల్యే రోషన్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రామ్ రాజ్ కాటన్స్ వారు నాణ్యమైన వస్త్రాలు అందించటమే కాకుండా వినియోగదారులకు నాణ్యమైన ధరలతో వ్యాపారం చేస్తూ వస్త్ర ప్రపంచంలో రాణిస్తున్నారని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. శనివారం రామ్ రాజ్ కాటన్స్ వారు రమ్యామ్ సారీషో రూమ్ ప్రారంభోత్సవం ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రొప్రైటర్స్ కానూరి శ్రీనివాసరావు,యశ్వంత్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వివిధ విభాగాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి ప్రారంభించారు. ఈ విభాగాలలో మొదటి, రెండువ కొనుగోలుదారులుగా మహంకాళి రామ్మోహనరావు,చామర్తి శ్రీరాములు (టెక్సమో) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, టిడిపి సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,కరుటూరి రమాదేవి, పెనుమర్తి రామ్ కుమార్, మండవ లక్ష్మణరావు, నంబూరి రామచంద్ర రాజు,చిట్టి బోయిన రామలింగేశ్వర రావు,రావూరి కృష్ణ,బొబ్బర రాజ్ పాల్,కుక్కల మాధవరావు, కె.ఎల్.ఎన్ ధన కుమార్,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి : టిడిపి నాయకులు మందపాటి



**చాట్రాయి, మేజర్ న్యూస్ :-** పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని టిడిపి నాయకులు మందపాటి బసవా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 37 మంది విద్యార్థులకు యుటిఎఫ్ సిలబస్తో కూడిన పుస్తకాలను తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మలుపు అని, ఏకాగ్రతతో చదివి పాస్ అవ్వాలని బసవా రెడ్డి సూచించారు. చదువు ద్వారా ప్రయోజకులుగా మారడమే కాకుండా,బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరారు. మంచి భవిష్యత్తు కోసం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సిలబస్ పుస్తకాల దాత బసవా రెడ్డికి ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణయ్య, జిఅమరయ్య, సత్యనారాయణ రెడ్డి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు జరిగే పల్స్ పోలియోని వినియోగించుకోండి



**చాట్రాయి, మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకో వాలని చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కె విజయలక్ష్మి, దుర్గా ప్రసాద్ సూచించారు. పోలియో మహమ్మారి నుండి మీ చిన్నారులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కూడా ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చాట్రాయి పీ హెచ్ సి పరిధిలో 21 గ్రామాల్లో ఐదు ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాటు పూర్తి చేసినట్లు చెప్పారు. 0 నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు కలిగిన 4706 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 32 పోలియో బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఏ శ్రీనివాస రెడ్డి, జ్యోతి, ఏం పీ హచ్ ఈ ఓ శ్రీధర్, పీ హచ్ ఎన్ నాగమణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం





**– పోలీసుల క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా ఎస్పి శివ కిషోర్**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ వార్షిక క్రీడా సంబరాలను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు.జిల్లా పోలీస్ అధికారుల, సిబ్బంది శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే లక్ష్యంతో 'జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్' నిర్వహిస్తున్నారు. కార్యక్రమ ప్రారంభంలో జిల్లా ఎస్పీ కి పోలీసు అధికారులు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు సబ్ డివిజన్ల సిబ్బందితో పాటు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ విభాగాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ఎస్పీ జెండా వందనం చేసి, ఆకాశంలోకి రంగురంగుల బెలూన్ల ను ఎగురవేసి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా క్రీడా పోటీ లకు హాజరైన అధికారులకు ముఖ్య అతిథి కి స్వాగతం పలుకుతూ ఇటువంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం సిబ్బందికి ఇదొక మంచి అవకాశం గా భావించాలని గెలుపు ఉన్నతిని సూచిస్తుందని, ఓటమి పట్టుదల ఓర్పున కు సూచిస్తుందని భావించాలని పేర్కొన్నారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ నక్కా సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న సిబ్బందికి స్వాగతం తెలియ చేస్తూ పోటీల్లో పాల్గొనడం అనేది శారీరిక దృఢత్వం కొరకే కాకుండా మానసిక దృఢత్వం కలిగి ఉంటుందని మానసికంగా సిబ్బంది స్థిరంగా ఉండగలిగితే ప్రజలకు మెరుగైన సేవలను సిబ్బంది అందించగలుగుతారని అన్నారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత మాట్లాడుతూ నిత్యం పోలీస్ సిబ్బంది ప్రజా క్షేత్రములో అలుపుపెరుగని శ్రమలు పడుతున్నారని, ఇటువంటి క్రీడలలో పాల్గొనడం సిబ్బందికి ఎంతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో కలిగి ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ఎస్పీ పోలీస్ స్పోర్ట్స్‌కు హాజరైన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన అంశాలను పంచుకున్నారు.తన నేషనల్ పోలీస్ అకాడమీ శిక్షణ రోజుల్లో క్రీడలకు, ప్రాక్టీస్‌కు ఇచ్చే ప్రాధాన్యతను గుర్తుచేసుకున్నారు. నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉంటూ కూడా, అతి తక్కువ సమయంలో ప్రాక్టీస్ చేసి అద్భుతమైన కవాతును నిర్వహించినందుకు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి పోలీస్ అధికారి తన దైనందిన జీవితంలో కనీసం అరగంట సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలి అని సూచించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎస్పీ నాగేశ్వరరావు ,డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, నూజివీడు డిఎస్పి కెవివిఎన్‌వి ప్రసాద్ ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ , ఎస్.బి ఇన్‌స్పెక్టర్లు మల్లేశ్వర రావు,డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా,ఆర్ఐ పవన్ కుమార్, సతీష్, వివిధ పట్టణాల ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 2 రహదారులకు రూ.10 కోట్లు మంజూరు

**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో,మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ చొరవతో మండలంలో సాస్కి నిధులతో 2ప్రధాన రహదారులు నిర్మాణానికి 10కోట్ల 18లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, తిమ్మాపురం నుంచి వీరిశెట్టి గూడెం ఇంటు రోడ్ వరకు 6.4కెఎం తారు రోడ్డు నిర్మాణం కు 3కోట్ల 58లక్షలు గొల్లగూడెం నుంచి మరంపల్లి వరకు 10.2కెఎం తారు రోడ్డు నిర్మాణంకి 6కోట్ల 60లక్షలు నిధులు మంజూరు అయినట్టు పంచాయతీరాజ్ ఇ ఇ కె. శ్రీను తెలిపారు.వాటి అంచనాల తయారీ కోసం శనివారం రోడ్లను స్తానిక నాయకులుతో కలిసి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, దేవరపల్లి వీరస్వామి చౌదరి, సొసైటీ చైర్మన్‌లు బొబ్బ రాము, మాసిరెడ్డి హరిబాబు, మండల పార్టీ నాయకులు నాదెళ్ల వేణు,



పాకాలపాటి మాణిక్యాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఏ ఇ లు,మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత :ఎమ్మెల్యే రోషన్ కుమార్






**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో మూడో శనివారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన స్వచ్ఛంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వఛతేకు ప్రాధాన్యమిస్తూ అధిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పట్టణంలో ప్రతి కుటుంబం పరిశుభ్రతకు తీసుకోవలసిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే వెంకటరమణ, పట్టణ టిడిపి అధ్యక్షులు కొంద్రెడ్డి కిషోర్, కూటమి నాయకులు రావూరి కృష్ణ, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, నంబూరి రామచంద్రరాజు, సిహెచ్ రామలింగేశ్వర రావు, కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, వలవల తాతాజీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

– సీఎం ఆర్ టి ఎఫ్ చెక్కుల పంపిణీ –జంగారెడ్డిగూడెం పట్టణానికి, మండలానికి చెందిన పలు గ్రామాల లబ్ధిదారులు 10 మందికి స్థానిక పట్టణ టిడిపి కార్యాలయంలో సుమారు రూ.7,50వేలు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ పేదరికంతో, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఆపదలో ఉన్నవారికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు అండగా ఉంటున్నారన్నారు. సమావేశంలో పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు కొంద్రెడ్డి కిషోర్, కుక్కల మాధవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపుతో డబ్బులు ఆదా : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** విద్యుత్ పొదుపును ప్రతి గృహ యజమానులు అలవర్చుకొని పొదుపుతో పాటు డబ్బును కూడా ఆదా చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. స్థానిక పట్టణ టిడిపి కార్యాలయం వద్ద శనివారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నేటి సతసంకల్పం రేపటి వెలుగుల సహకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వినియోగదారుల అవగాహన సదస్సుకు జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ ఈ ఈ పీర్ అహ్మద్ ఖాన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపుతో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచనలను సలహాలను వివరించారు. రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చు అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గృహ వినియోగదారులకే వర్తిస్తుందన్నారు.సమావేశంలో డిప్యూటీ ఈ ఈ యు సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొంద్రెడ్డి కిషోర్, టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణ రావు,రావూరి కృష్ణ, సిహెచ్ రామలింగేశ్వర రావు,పెనుమర్తి రామ్ కుమార్, పాల్గొన్నారు.ఈ సందరరేగా విద్యుత్ పొదుపు పై రూపొందించిన ప్రచార పత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

## సచివాలయ సిబ్బందికి పీసా చట్టం అవగాహన

**– ఎంపీడీవో వెంకటలక్ష్మి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని సచివాలయ సిబ్బందికి పిసా చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు.శనివారం ఎంపీడీవో కార్యాలయంలో 3వ రోజు పిసా చట్టంపై వాటిని అమలు చేసే తీరుపై అధికారులకు తెలియజేశామని చెప్పారు.పీసా చట్టం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి.నిఖిల్ మధు చరణ్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ రామనుజం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్ వెలస్లీ, జీలుగుమిల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగంపై ఎక్సైజ్ శాఖ అవగాహన




**నరసాపురం, మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల వినియోగయ దుష్పరిణామాలపై ఎక్సైజ్ %డ% ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జానకి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గంజాయి, కోకైన్, గుట్కాలు లాంటి మత్తు పదార్థాలు వాడటం వల్ల నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తింటుంద న్నారు. శరీరంలోని ప్రధాన భాగాలైన ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్ లాంటివి పాడై జీవితం నిర్వీర్యం అవుతుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసై వాటిని వదల లేక ఇబ్బంది పడుతున్న వారి కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డి ఎడిక్స న్ సెంటర్ ఏర్పాటు చేశారని, ఈ సెంటర్లో వైద్యంతో పాటు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు.

ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తుంటే సమాచారాన్ని 9440902 438కి అందించాలని సీఐ కోరారు. కళాశాల అకాడమీక్ ప్రిన్సిపాల్ కూర్మా రావు మాట్లాడుతూ ఇప్పటికే తమ కళాశాలలో కమిటీ ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు ఎస్ఐ కాశీమ్, ఎండి జైనుల్లా బుద్దీన్ తదితరులు మాట్లాడారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఉన్నత రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలు బాల్య వివాహాలు నిర్మూలన పై 100 రోజుల ప్రణాళిక లో భాగంగా నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చిన మామిడి మున్సిపల్ హై స్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ డి. జితేంద్ర ఫణి అధ్యక్షన శనివారం జరిగిన కార్యక్రమానికి బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశ్ రావు ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లకి 18 సం.రాలు మగపిల్లవానికి 21 సం.రాలు దాటకుండా వివాహం చేస్తే చట్టరీత్య నేరం, వివాహం చేసిన వారికి, తల్లిదండ్రులకు జరిమానాతో పాటు, జైలు శిక్ష కూడా విధిస్తారని, విద్యార్థులు ఇది గమనించి వారి తల్లిదండ్రులకు గ్రామస్థులకు తెలియజేయాలన్నారు. లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్యానాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత పదవులు సాధించిన మహానుభావులు ఎంతోమంది ఉన్నారని, చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందాలని, దేశ నాయకుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలన్నారు మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ సోషల్ మీడియా , ఇన్స్టాగ్రామ్ , ఫేస్ బుక్ ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకుని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ప్యానెల్ లాయర్ చాముండేశ్వరి మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చినా, ఎవరైనా ఇబ్బంది కలిగించినా విద్యార్థులకు ముందుగా తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ చెప్పాలి లేదా టోల్ ఫ్రీ నంబర్ 15100, 1098కి ఫోన్ ద్వారా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పి.ఎల్.వి. విజయ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంలో గాంధీ పేరు తొలగించటం అన్యాయం




**నరసాపురం, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును వ్యతిరేకిస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో వివిధ ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ దేశంలో 12 కోట్ల 20 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పించే చట్టాన్ని నిర్వీర్యం చేయటం తగదని అన్నారు. ఈ చట్టం అమలులో 40శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడమంటే కేంద్రం తన బాధ్యతనుండి తప్పుకోవడమేనని విమర్శించారు. బిల్లులో పొందుపరిచిన అంశాలను గమనిస్తే ఉపాధి హామీ చట్టం ద్వారా జరిగే పనుల్లో కాంట్రాక్టర్లు, యంత్రాలు ప్రవేశించి కూలీల ఉపాధి దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం అంటే భారతజాతిని అవమానించడమేనని అన్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన బిల్లును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ,మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్రావు,సిఐటియు సీనియర్ నాయకులు పొగాకు నారాయణరావు, రైతు సంఘం మండల కార్యదర్శి గుత్తుల శ్రీరామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుబ్బల నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి కోడి లక్ష్మణరావు, బొక్కా శ్రీనివాసరావు,కొల్లాటి పుష్పకుమారి, మానికల అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలి : మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగలక్ష్మి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పర్యావరణానికి కాలుష్యం కలిగించే ఏ వస్తువును మనం వాడకూడదని మున్సిపల్ ఛైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు.

స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్రలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయం నుండి బోసు బొమ్మ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకటరమణ కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెలగరపు జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్,టిడిపి నాయకులు షేక్ ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన






**ఏలూరు, మేజర్ న్యూస్ :** హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ అశోక్ నగర్ నందుగల క్లబ్ కాంప్లెక్స్ నందు అధ్యక్షులు లయన్ బొల్లా సత్యనారాయణ అధ్యక్షతన సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పోలీస్ శాఖ నుండి ఆ విభాగానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దాసు,సబ్ ఇన్స్పెక్టర్ వల్లి పద్మ హాజరై సదరు నేరాలపై లయన్స్ సభ్యులకు అవగాహన కల్పించారు.

వారు మాట్లాడుతూ ఇటీవల అనేకమంది ఎలా మోసపోయి లక్షలు రూపాయలు పోగొట్టు కోవడం జరిగిందో ఉదాహరణలతో తెలియచేసారు. తెలియని లింక్ లు,క్రొత్త ఫోన్ కాల్స్కు స్పందించవద్దని, ఆశ అత్యాశ కు దూరంగా ఉండాలని, మరింత జాగ్రత్తగా భాధ్యతగా వ్యవహరించాలని కోరారు. డిజిటల్ అరెస్టులు ఉండవని భయాందోళనలు చెందవద్దు అని అన్నారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ ఎవరికైనా ఇబ్బంది కలిగిన యెడల 1930 నెంబర్ కి కాల్ చేసి రిపోర్ట్ చేయమని,లేదా తమ స్టేషన్ లో సంప్రదించమని తెలిపారు. లయన్స్ క్లబ్ నాయకులు అధికారులకు గౌరవ సత్కారం అందించారు.

ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా గవర్నర్ వి.మురళీమోహనరావు,జిల్లా నాయుకులు ఎల్.వెంకటేశ్వరరావు, సభ్యులు వై.సత్యనారాయణ, బోయపాటి కృష్ణారావు,యోగా ఆదినారాయణ, శ్రీహరికోటి తదితరులు మాట్లాడారు. క్లబ్ కోశాధికారి కూరపాటి సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

## సబ్ కలెక్టర్, తాసిల్దార్ కార్యాలయాల్లో పరిశుభ్రత





**నర్సాపురం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం, తాసిల్దార్ కార్యాలయంలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, కార్యాలయాల సిబ్బంది చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. కార్యాలయం తో పాటు ప్రాంగణమంతా శుభ్రపరచి చెత్త ను అంటించారు. నెలలో ప్రతి మూడో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడితే కార్యాలయాల ప్రాంగణాలు దగ్గర ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆర్డిఓ దాసిరాజు అన్నారు. ఈ కార్యక్రమాల్లో అటెండర్ దగ్గర నుండి ఆఫీసర్ వరకు చీపుర్లు పట్టడం విశేషం. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎం నాగులపల్లి అంగన్వాడీ కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణాంధ్ర



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ కె మణి ఆధ్వర్యంలో ముస్తాబు కార్నర్స్ ఏర్పాటు చేసి పిల్లలకు ఉదయం లేచిన సమయం నుండి బ్రష్ చేయడం హ్యాండ్ వాష్ చేయడం తదితర విషయాలను చిన్నపిల్లలకు క్లుప్తంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గోవాడ జ్యోతి, బిరాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 1వ ఎంఈఓగా ధనలక్ష్మి



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మండలమైన కుక్కునూరుకు ఒకటవ మండల విద్యాశాఖ అధికారిగా ధనలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారులు కుక్కునూరు మండ లానికి ఇన్చార్జి ఎంఈఓగా నాకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అలాగే మండలంలో ఉన్న పాఠశాలలు సక్రమంగా నడిపించే విధంగా కృషి చేస్తానని వారు అన్నారు

## టిడిపిలో చేరిన15 మంది వైసిపి నాయకులు



జంగారెడ్డిగూడెం పట్టణంలో ఒకపక్క వైసీపీకి రాజీనామాలు మరోపక్క టిడిపిలోకి వైసిపి నాయకులు చేరికలు. ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రగతిశీల పాలన,సంక్షేమ కార్యక్రమాలను విశ్వసించి, బాట గంగానమ్మ లేఔట్లో ఉన్న వైసీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు. స్థానిక టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంతో ఆరోగ్య పరిస్థితులు






**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆహ్లాదకర వాతావరణమే ఆరోగ్యకర పరిస్థితులకు పటిష్ట బాటలు వేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విద్యార్థులకు సూచించారు. దాన్ని దృష్టిలో పెట్టుకునే కూటమి ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తోందన్న ఆయన,,, వాటన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటూ పాఠశాల విద్యను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపడుతూ వస్తున్నారు. దీనిలో భాగంగానే సరికొత్త పంథాలో పయనిస్తూనే మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాని పేరే ముస్తాబు. ఈ కార్యక్రమం ద్వారా ఏకకాలంలో పాఠశాలల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలకు పెద్దపీట వేసేలా కార్యాచరణను రూపొందించారు. ఇదేక్రమంలో ఏలూరు 28వ డివిజన్ ఖండ్రికగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తోన్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించిన ఎమ్మెల్యే చంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచేందుకు తమవంతుగా విద్యార్థులు కృషిచేయాలని హితవు పలికారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సిద్ధం చేసిన పొ2ంగలిని రూచిచూసిన ఆయన,సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. తదనంతరం తరగతి గదులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చంటి కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరాతీశారు. ఇదేసమయంలో విద్యార్థులతో మమేకమైన ఆయన వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

## దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్వీఆర్ సర్కిల్లో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్నమైన ప్రతిభ, నైపుణ్యాలను కలిగి ఉంటారని అందుకు అనుగుణమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలియజేశారు. దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు హృదయ పూర్వకంగా మెలగాలని ఆయన కోరారు.

## ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** విద్యార్థుల లో రోజువారి పరిశుభ్రత, అలవాట్లు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రమైన ఆగిరిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో మండల విద్యాశాఖ అధికారి 2 కొవ్వలి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో2 మాట్లాడుతూ విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రత, అలవాట్లు స్థిరీకరణ చేయడం వలన క్రమశిక్షణ ,నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తెలిపారు. పాఠశాలలోని ప్రతి తరగతి గదిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్నర్లో నెయిల్ కట్టర్, అద్దం, సబ్బు, దువ్వెన వంటి వస్తువులను ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మక్కే వేణుగోపాలరావు, దాసరి విజయదుర్గ, భీమవరపు హర్షవర్ధని, సర్నాల అరుణ, మాతంగి నీలావత మ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బడేటికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి గారపాటి చౌదరి



**ఏలూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య. (చంటి ) నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన. బిజెపి నాయకులు.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి బడేటి చంటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్ విఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ పురస్కరించుకొని గణితములో ప్రతిభ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు గెలుపొందినటువంటి విద్యార్థులకి సర్టిఫికెట్ మరియు మెమెంటోస్ అందజేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి ఎం వీరాస్వామి మరియు పాఠశాలకు ప్రముఖ దాత అయినటువంటి సంగినిడి వెంకట రంగారావు ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గణితం ప్రాముఖ్యత చిన్నతనము నుంచి గణితం పట్ల ఆసక్తి పెంచుకొని చదువుకున్నట్లయితే భవిష్యత్తులో మంచి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ ,ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. రోజా. లీల కుమారి పాల్గొన్నారు,

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన అప్పలనాయుడు



**పెరవలి /ఏలూరు, మేజర్ న్యూస్:** నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో ప్రతిష్ఠాత్మంకంగా చేపట్టిన అమరజీవి జలధర వాటర్ గ్రీడ్ ప్రాజెక్ట శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శనివారం విచ్చేశారు.

పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో గణిత దినోత్సవ వేడుకలు



**తణుకు, మేజర్ న్యూస్ :**తణుకు శ్రీ చైతన్య పాఠశాల యందు గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మ్యాథ్స్ డే ఆకారంలో విద్యార్థులు వివిధ ఆకృతులలో ఆసనాలు వేశారు. భారతదేశం గర్వించదగ్గ గణిత దిగ్గజం శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు డిసెంబర్ 22న ప్రపంచ గణిత దినోత్సవంగా జరుపుకోవడం ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, ఎకడమిక్ కోఆర్డినేటర్ రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ ఆసనాలతో పాటు గణిత దినోత్సవాన్ని కూడా ఆసన రూపంలో తెలియజేశారు. ఈరోజు జరిగిన వ్యాసరచన వక్తృత్వ పోటీలలో పాఠశాలలోని ప్రతి విద్యార్థి పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. సోమవారం నిర్వహించే మ్యాచ్ ఎక్స్పో లో మరిన్ని ప్రయోగాలతో అలరించమన్నారని ప్రధానోపాధ్యాయురాలు నాగ రజిని తెలియజేశారు. బాల్యం నుండి అన్ని విషయాలలో రాణించాలంటే క్రమశిక్షణ చాలా అవసరమని తగిన విధంగా తర్ఫీదును అందించే ఉపాధ్యాయులు కూడా అంతే అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిన్ శ్రీనివాసరావు, సి ఇంచార్జ్ మణికంఠ, గణిత ఉపాధ్యాయులు పుష్పలత, రజిని, భవాని, వెంకటలక్ష్మి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేత గొర్రెల శ్రీధర్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలో స్థానిక ఎస్వీ ఆర్ సర్కిల్ వద్ద తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 65వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నన్ను మీలో ఒకడిగా ఒక సోదరభావంగా నన్ను ఆహ్వానించి మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకునేలా చేసినటువంటి దివ్యాంగుల సోదర సోదరీమణులందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గొర్రెల శ్రీధర్ ని శాలువాతో సత్కరించి, మెమొంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాజరైన అందరికీ గొర్రెల శ్రీధర్ విందు భోజనం ఏర్పాటు చేశారు.

## పవన్ కళ్యాణ్ ను కలిసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**పెరవలి /నర్సాపురం, మేజర్ న్యూస్ :** పెరవలి వద్ద జరగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తీర ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటి సరఫగా పథకం భూమి పూజకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పెద్దిరాజును పరిచయం చేశారు. జల జీవనం మిషన్ నిధులతో చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్టును శనివారం లాంఛనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మీరు చూపుతున్న అభిమానాన్ని మరువలేమని పెద్దిరాజు పవన్తో అన్నారు. ఉప్పాడలో మత్స్యకారుల పట్ల చూపుతున్న చొరవ అభినందనీయం అని రాష్ట్ర మత్స్యకారుల తరఫున మీకు కృతజ్ఞతలు అని పెద్దిరాజు పవన్ తో అన్నారు.

# చేనేత, హస్తకళల ఉత్పత్తులు ప్రోత్సహించాలి





- ఐఎల్‌టిసిలో ఎక్స్ పో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగరాణి,విప్ నాయకర్

**నర్సాపురం రూరల్,మేజంన్యూస్ :** భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా తయారుచేసిన చేనేత,హస్తకళల ఉత్పత్తులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గలఅంతర్జాతీయ లేస్‌సెంటర్లో ఏర్పాటుచేసిన రెండవ హస్తకళలఎక్స్‌పోను జ్యోతి ప్రజ్వలన చేసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన చేనేత,హస్త కళఉత్పత్తులతో ఇంత పెద్ద ఎత్తున నరసాపురాన్ని ఎంచుకొని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శనలోని ఉత్పత్తులు హ్యాండీక్రాఫ్ట్, ఫ్యాషన్ జ్యువెలరీ, గృహ ఉపకరణాలు,ఫర్నిచర్, లేసు ఉత్పత్తులు,కలంకారి వస్త్రాలు, హ్యాండ్ బ్యాగ్స్,రెడీమేడ్ వస్త్రాలు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్నాయి అన్నారు. వందల సంవత్సరాల నాటి కళా సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. హస్త కళా ఉత్పత్తులు అలంకరణకే కాకుండా రోజువారి వినియోగంలో ఉండే విధంగా రూపొందించి తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. భారత దేశంలోని విభిన్న సంస్కృతులకు చెందిన హస్తకళ ఉత్పత్తులను తీసుకురావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మన జిల్లా వాసులే కాకుండా సమీప జిల్లాల ప్రజలు కూడా ఈ హస్తకళల ఎక్స్‌పో ను తిలకించి, కళాత్మక ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత, హస్త కళలను ప్రోత్సహించాలన్నారు. 2వ హస్తకళల ఎక్స్‌పో ఈనె ల 24 వరకు జరుగుతుందన్నారు.ఇది మన చేతివృత్తులవారి అసాధారణ నైపుణ్యం, సృజనాత్మకత, అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డెవలప్‌మెంట్ కమిషనర్ హస్తకళలు కార్యాలయం ప్రాంతీయ సంచాలకులు లక్ష్మణ రావు, ఈపీసీహెచ్ సభ్యులు కలవకొలను నాగ తులసి రావు, ఈపీసీహెచ్ కార్యనిర్వాహక సంచాలకులు ఆర్. కె వర్మ, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ బందెల భారతి సీనియర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పెరవలి మండలంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కి పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌తో నియోజకవర్గ అభివృద్ధిని తెలియజేసినట్లు చెప్పారు.

ఎంతో ఆప్యాయంగా పవన్ కళ్యాణ్ పలకరించినట్లు పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలనుముందుకు తీసుకెళ్తోందని అన్నారు. వీరితోపాటు జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన 'యేసు '





- దయ,ప్రేమ,శాంతి,సేవా గుణాలను నేర్పించిన త్యాగమూర్తి ' క్రీస్తు '

**భీమవరంమేజర్ న్యూస్:** భీమవరం బీవీ రాజు కళాశాల మినీ ఆడిటోరియం నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రేమ మూర్తిగా భువిలోకి వచ్చిన ఏసుక్రీస్తు క్షమా గుణాలు, సూక్తులు నేటి సమాజానికి మార్గదర్శకం అన్నారు. ఏసు ప్రభువు జన్మదినం ప్రతి సంవత్సరం ఈ నెల 25వ తేదీన జరుపుకుంటామన్నారు. ఆ రోజుకు నెలరోజులు ముందు నుంచి సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రార్థనలు జరుపుకుంటున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా వేడుకలు అందరము కలిసికట్టుగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తాను కూడా చర్చికి వెళతానన్నారు.ఏసుక్రీస్తు ప్రభువు అంటేనే ప్రేమ,దయ, క్షమ గుణాలకు ప్రతిరూపమన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రజల కొరకు వచ్చిన ఏసుక్రీస్తు పరిపూర్ణమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.ఆయనను గుర్తు చేసుకోవటమే ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ప్రపంచ దేశాలన్ని క్రిస్మస్ పండుగను గొప్ప వేడుకగా జరుపుకుంటారని వివరించారు. జిల్లా ప్రజలు ఆనందంగా క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. జిల్లా ప్రజలంతా శాంతి, సమాధానాలతో కలిసి మెలిసి ఆనందంగా ఉండాలని కోరారు. క్రిస్మస్ పండుగ సంతోషాన్ని అందరిలో నింపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు.ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. క్రైస్తవ సోదరులంతా సమాధానంతో పండుగను వేడుకగా జరుపుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ పెద్దలు, పాస్టర్లకు పంచిపెట్టారు. అనంతరం కొవ్వొత్తులతో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ అధికారి కె. ఎస్ ప్రభాకరరావు, పర్యవేక్షకులు మూర్తి, బిషప్ రెవరెండ్ పి జయరావు, రెవరెండ్ దామన్ కుమార్, పాస్టర్ శామ్యూల్ విష్ణు కాలేజ్ శ్రీనివాస్ వర్మ, పాస్టర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్స్ డిగ్రీ కళాశాల లో యాంటీ డ్రగ్స్ అవగాహన



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, భీమవరం వారి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారంగంజాయి నాటుసారా మరియు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనిలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల వలన మానవుల ఆరోగ్యం ,మానసిక స్థితి పై కలిగే చెడు ప్రభావాలను , సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు కలుగజేస్తాయో అవగాహన కల్పించినట్లు పాలకొల్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ఛైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్, అడ్వయిజర్ మూర్తి, సీతారామారావు మరియు ఎక్సైజ్ ఎస్.ఐ., గోపు రఘు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ



**ఉండి,మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఉండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వి. వి ఎస్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉండి మండల వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు మహదేవపట్నం గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి జె.వి.టి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు లేనియెడల రోగాలకు బారిన పడటం తధ్యమని సూచించారు చిన్నారులతో ర్యాలీ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేయించి ప్రతిజ్ఞ చేయించారు ఎన్ ఆర్ పి అగ్రహారం లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సివిఎస్ఎ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ చెత్తాచెదారాన్ని పంచాయతీ చెత్త సేకరణ వాహనానికి అందించాలని సూచించారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి నీరు నిలవ లేకుండా ఉంచుకోవాలని లేనిపక్షంలో దోమలు చేరి వైరల్ జ్వరాల బారిన పడతారని గుర్తు చేశారు పలు గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు గ్రామ అభివృద్ధి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## దివ్యాంగులకు స్ఫూర్తి దాతల సహకారమే

- హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా' సత్యప్రసాద్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** పుట్టుకతో గానీ,ప్రమాదంలో గానీ శరీర అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగులకు దాతల సహకారం ఎంతో స్ఫూర్తి దాయకమని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా' కోనేరు సత్యప్రసాద్ అన్నారు.శనివారం ధనశిక్ష చారిటీస్ సంస్థ సహకారముతో 14మంది దివ్యాంగ బాలలకు గాను 15 కృత్రిమ కాళ్ళను అందచేసిన సందర్భముగా ధనశిక్ష సంస్థ ప్రతినిధులను అయన అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇబ్బందులలో వున్నవారికి సహాయపడం దైవ సేవతో సమానమన్నారు.

ధనశిక్ష సంస్థ డైరెక్టర్ ప్రజ్వల్ సుంద్రు మాట్లాడుతూ హీల్ సంస్థ సహకారముతో ఇప్పటి వరకు 46 మందికి గాను 49 కృత్రిమ కాళ్ళు అందచేశామని, అంతేగాక మరికొంత మంది పేదవిద్యార్థుల ఉన్నత విద్యకు సహకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో ధనశిక్ష సంస్థ ప్రతినిధులు సమీర్, లక్ష్మణ్, స్నేహిత్, హీల్ సి ఈ ఓ కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.